సమస్యలుంటే సాక్షికి చెప్పండి

మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను కింద ఫోన్ నంబర్‌కు వాట్సాప్ చేయండి

98490 98674

నంబర్‌ను సంప్రదించండి

క్లుప్తంగా

శాకంబరిదేవిగా కనకదుర్గమ్మ



శాకంబరిగా కనకదుర్గమ్మ

గాజువాక: రాఖీ పౌర్ణమి సందర్భంగా స్థానిక డ్రైవర్స్ కాలనీలోని కనకదుర్గమ్మకు శనివారం ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పండ్లు, కూరగాయలతో శాకంబరీదేవిగా సర్వాంగ సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.

శేష జీవితం హాయిగా సాగాలి



శ్రీనివాసరావు, రమ దంపతులను సత్కరిస్తున్న ఆర్యవైశ్యులు

పెదగంట్యాడ: విశాఖ ఉక్కులో సుదీర్ఘకాలం పనిచేసిన కులుకూరి శ్రీనివాసరావు శేష జీవితం హాయిగా సాగాలని నడుపూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బొడ్డు కృష్ణారావు అన్నారు. స్టీల్‌ప్లాంట్ ఎస్‌బీఎం డిపార్ట్‌మెంట్‌లో పనిచేసి ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన శ్రీనివాసరావు, రమ దంపతులను సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సత్కరించారు. గాజువాక ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి కులుకూరి మంగరాజు, సంఘం సభ్యులు, బెల్లాల వెంకటరావు, వి నరసింహమూర్తి, బచ్చు సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

12న ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న వైద్యాధికారి డాక్టర్ ప్రసాద్‌రాజా

పెదగంట్యాడ: అందరి సహకారంతో ఈనెల 12న జరిగే నులి పురుగుల దినోత్సవాన్ని విజయవంతం చేద్దామని దేవాడ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ప్రదీప్ ప్రసాద్‌రాజా పిలుపునిచ్చారు. దేవాడ పీహెచ్‌సీ సిబ్బందితో శనివారం పాలవలస గ్రామంలో సమీక్ష నిర్వహించారు. అనంతరం నులిపురుగుల నివారణ దినోత్సవం పోస్టర్ ఆవిష్కరించారు. ఒకటి నుంచి 19 ఏళ్లు కలిగిన ప్రతి ఒక్కరూ ఆల్బెండజోల్ మాత్రలు వేసుకునే విధంగా అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సిబ్బంది ఎం. శ్రీనివాసరావు, జె. పూర్ణమణి, ఎన్. గోవింద్, కాకి వరలక్ష్మి, వై. రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

లిఫ్టుల నిర్మాణ పనులు చక చకా...



రైల్వే స్టేషన్‌లో ఫుట్ ఓవర్ వంతెనను అనుసంధానం చేస్తూ నిర్మిస్తున్న లిఫ్టులు

అగనంపూడి: దువ్వాడ రైల్వే స్టేషన్‌లో రెండు లిఫ్టుల నిర్మాణ పనులు వేగవంతంగా సాగుతున్నాయి. ప్రస్తుతం నాలుగో నంబర్‌ప్లాట్‌ఫారంపై ఉన్న లిఫ్ట్ ఏడాదిన్నర కిందట ఏర్పాటు చేశారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న 1,2,3,4 ప్లాట్‌ఫారాలను అనుసంధానం చేసేలా 12 మీటర్ల వెడల్పుతో ఫుట్ ఓవర్ వంతెనవద్ద వీటిని నిర్మిస్తున్నారు. రెండు లిఫ్టులు అందుబాటులోకి వస్తే వృద్ధులు, దివ్యాంగులు చంటి పిల్లలు, లగేజీలతో రవాణా చేసే ప్రయాణికులకు ఒకింత భారం తప్పనుంది.

విరివిగా మొక్కలు నాటాలి

అగనంపూడి: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు, కళాశాలల్లో హరిత వనాన్ని అభివృద్ధి చేసేందుకు విరివిగా మొక్కలు నాటాలని ఏపీఎస్‌జీసీ అనకాపల్లి జిల్లా కోఆర్డినేటర్ శిష్టు ఖగేశ్వరరావు కోరారు. అగనంపూడిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో విద్యార్థులు, అతిథులతో మొక్కలు నాటించి వాటి సంరక్షణ బాధ్యత చేపట్టాలన్నారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సహకారంతో హరిత ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. నాటించిన మొక్కలకు విద్యార్థులతో యాప్‌లో ఫొటోలు అప్‌లోడ్ చేయాలని కోరారు. కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్లు వర్మ, రాధారాణి, అన్నాజీరావు తదితరులు పాల్గొన్నారు.

ఐకమత్యంతోనే హక్కుల సాధన

ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో ఉద్ఘాటించిన వక్తలు





మహనీయుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న డైరెక్టర్లు, జీఎంలు, నాయకులు, వేడుకలకు హాజరైన స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులు, కుటుంబ సభ్యులు

ఉక్కునగరం: ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని స్టీల్‌ప్లాంట్‌లో ఘనంగా నిర్వహించారు. ఉక్కునగరం క్లబ్ ఎంపీ హాలులో శనివారం సాయంత్రం నిర్వహించిన కార్యక్రమానికి స్టీల్‌ప్లాంట్ డైరెక్టర్ (పర్సనల్) సురేష్ చంద్ర పాండే ముఖ్య అతిథిగా, డైరెక్టర్ (ఆపరేషన్స్) సలీం జి పురుషోత్తం విశిష్ట అతిథిగా హాజరయ్యారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రామ్, బిర్సా ముండా చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆదివాసీలంతా ఐక్యంగా పోరాడి హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. లేనిపక్షంలో అన్యాయానికి గురయ్యే అవకాశాలు ఉంటాయన్నారు.

ఆకట్టుకున్న థింసా నృత్యాలు

గిరిజనుల సాంప్రదాయాలను కళ్ల కట్టేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. 10 థింసా బృందాలు వివిధ రకాలు నృత్యాలు చేసి అలరించాయి. ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షుడు బి. తొడన్న అధ్యక్షత నిర్వహించిన కార్యక్రమంలో స్టీల్‌ప్లాంట్ హెచ్‌ఆర్ విభాగాధిపతి ఎం. మధుసూదనరావు, జీఎం ఎన్. భాను, డీజీఎం డి. రాధిక, అసోసియేషన్ ప్రధానకార్యదర్శి బయ్యే మల్లయ్య, వివిధ అసోసియేషన్లు, కార్మిక సంఘాల నాయకులు డి. ఆదినారాయణ, కె.ఎస్.ఎన్. రావు, మంత్రి రాజశేఖర్, జె. అయోధ్యరామ్, యు. రామస్వామి, అసోసియేషన్ ఎస్. సత్యనారాయణ, మోహన్‌బాబు, ఎల్.వి. రమణ, ఎం.గణేష్, పుల్లారావు, కె.వి. రత్నం, బి.డి. నాయక్, వేణుగోపాల్, లైజన్ ఆఫీసర్లు బాబూనాయక్, ఎస్. సుందరం తదితరులు పాల్గొన్నారు.

భెల్‌లో ఘనంగా ఆదివాసీ దినోత్సవం

గాజువాక: ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని భెల్ ఎస్టీ సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా భెల్ హెచ్‌ఆర్ హెడ్ ఎస్.లీలా, హెచ్‌ఆర్ డీజీఎం చంద్ర శేఖర్ తదితరులు డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీ హక్కులను పోరాడి సాధించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్సీ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.దేవుడు, జి.కిరణ్, కార్మిక సంఘాల నాయకులు సీతన్న నాయుడు, కె.ప్రకాష్, సీహెచ్.మురళీశ్వరరావు, ఎస్.జగన్నాథరావు పాల్గొన్నారు.



భెల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న అధికారులు, నాయకులు



థింసా నృత్యం చేస్తున్న కళాకారులు

మార్మోగిన గోవింద నామస్మరణ

ఉక్కునగరం: స్థానిక సెక్టార్–1లోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం గిరి ప్రదక్షిణ వైభవంగా జరిగింది. పౌర్ణమి సందర్భంగా సాయంత్రం 6 గంటలకు ప్రారంభమైన గిరి ప్రదక్షిణలో గోవింద నామస్మరణ మార్మోగింది. ఆలయ అర్చకులు భావనారాయణ స్వామి, మనోజ్ స్వామి, హరినారాయణ స్వామి నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. అంతకు ముందు వేకువజామున వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. స్వామి పచ్చకర్పూరం అలకంరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.



ఆలయ గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు

తుప్పలతో తిప్పలు!

- దారి కనిపించకపోవడంతో వాహనచోదకుల ఇక్కట్లు
- తరచూ ప్రమాదాలు



రోడ్డుకు ఇరువైపులా పెరిగిన తుప్పలు



ప్రమాదకర మలుపు

పెదగంట్యాడ: తుప్పలు తిప్పలు పెడుతున్నాయి. వాహన చోదకుల పాలిట యమపాశాలుగా మారుతున్నాయి. దారి పొడువునా.. రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలతో ఇక్కట్లు పడుతున్నారు. సక్రమంగా దారి కనిపించకపోవడంతో వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. మండలంలోని యారాడ తీర ప్రాంతానికి వెళ్లి సేద దీరాలని నిత్యం వేలాది మంది వెళ్తుంటారు. అలాగే పర్యాటకుల సంఖ్య కూడా ఎక్కువే. అయితే ఈ తీరానికి పెదగంట్యాడ నుంచి గంగవరం మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. రహదారి మొత్తం కొండలపై నుంచి ఉండడం.. అది కూడా ఘాట్ రోడ్డు మీదుగా ప్రయాణించాల్సి ఉంటుంది. సుమారు ఆరు కిలో మీటర్ల మేర ఈ రోడ్డు విస్తరించి ఉంది. అయితే రోడ్డుకు ఇరువైపులా ఉన్న మొక్కలు ఏపుగా పెరిగిపోవడంతో రహదారి కనిపించడం లేదు. అలాగే ప్రమాదకరమైన మలుపు ఉన్నా అక్కడ హెచ్చరిక బోర్డులు కూడా కనిపించకపోవడంతో వాహనచోదకులు ఎదురుగా వచ్చే వాహనాలను గుర్తించకుండా దూసుకుపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇంత జరిగినా అధికారులు మాత్రం తుప్పలను తొలగించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రజల ప్రాణాల మీదకు వచ్చినా పట్టించుకోవడం లేదు. సెలవు రోజుల్లో, ఆదివారం వంటి రోజుల్లో కుటుంబాలతో కలసి యారాడ వెళ్లే వారు ఎక్కువగా ఉంటారు. ఈ రహదారి ప్రమాదకరంగా మారడంతో వారంతా భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి యారాడ రోడ్డులో ఏపుగా పెరిగి రోడ్డును కనిపించకుండా ఉన్న తుప్పలను తొలగించాలని అలాగే ప్రమాదకర మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

మూడు కుటుంబాలకు బాసటగా.



నిత్యావసర వస్తువులు అందిస్తున్న సర్వహిత చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు

అగనంపూడి: సర్వహిత చారిటబుల్ ట్రస్ట్ తన సేవా కార్యక్రమాల్లో భాగంగా మూడు నిరుపేద కుటుంబాలకు బాసటగా నిలిచింది. జీవీఎంసీ 79, 85 వార్డుల పరిధిలోని పెదమడక, కేఎస్ఎన్‌రెడ్డినగర్, తలారివానిపాలెంలో అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న మూడు కుటుంబాలకు వీటిని పంపిణీ చేశారు. ఒక్కో కుటుంబానికి 25కిలోల బియ్యం, పప్పు, పంచదారు, నూనె, చింతపండుతోపాటు వంట సామగ్రి అందించారు. సర్వహిత చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి శీరంశెట్టి గోవిందరావు మాతృమూర్తి లక్ష్మమ్మ వర్ధంతిని పురస్కరించుకొని వీటిని సమకూర్చారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఐఆర్‌సీహెచ్ అప్పారావు, ఇందల చినఅప్పారావు, ట్రస్ట్ వ్యవస్థాపకులు గుదే సుశీలా గజేంద్రరావు, ప్రతినిధులు మస్తాన్‌రెడ్డి, గంధోళి నరసింగరావు, బొండా ఈశ్వరరావు, గోవిందరావు పాల్గొన్నారు.

అప్పన్నకు వైభవంగా నిత్యకల్యాణం

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి శనివారం నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. ఆలయ కల్యాణ మండపంలోని వేదికపై స్వామి వారిపై ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి, భూదేవిలను అధిష్టింపజేసి కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, యజ్ఞోపవీతం, జీలకర్రబెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాల ఘట్టాలతో కల్యాణం నిర్వహించారు. ఉభయదాతలకు స్వామివారి అక్షింతలు, ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

సత్తెమ్మతల్లికి పంచామృతాభిషేకాలు



సత్తెమ్మతల్లికి పూజలు చేస్తున్న నాయకులు

గాజువాక: కొత్తగాజువాక రాజీవ్‌మార్గ్‌లోని కొలువైన సత్తెమ్మతల్లి పండగలో భాగంగా అమ్మవారికి శనివారం పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ బొడ్డు నర్సింహపాత్రుడు చేతులమీదుగా క్షీరాభిషేకం జరిపించారు. భారీ సంఖ్యలో మహిళలు అమ్మవారికి దర్శించుకొని కుంకుమ పూజలు, అభిషేకాలు, మంగళ స్నానాలు నిర్వహించారు. అమ్మవారి పండగ మూడు రోజులపాటు నిర్వహించనున్నట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ సూరిశెట్టి శివ, ప్రతినిధులు శరగడం ఆది వెంకట సత్యనారాయణ, పెంటకోట వెంకట సత్యనారాయణ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయల కమిటీ నాయకులు శరగడం వెంకటరమణ, శరగడం కోటి, దొడ్డి రమణ, మద్దాల అప్పారావు, మళ్ల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

సంప్రదాయానికి ప్రతీక రక్షాబంధన్



వైఎస్సార్‌సీపీ గాజువాక సమన్వయకర్త దేవన్‌రెడ్డికి రాఖీ కడుతున్న వరలక్ష్మి



గురుమూర్తిరెడ్డికి రాఖీ కడుతున్న బ్రహ్మకుమారీ సంస్థ ప్రతినిధులు

గాజువాక: అన్నా చెల్లెళ్ల అనుబంధానికి రాఖీ పండుగ ప్రతీకగా నిలుస్తుందని వైఎస్సార్‌సీపీ గాజువాక సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్‌రెడ్డి అన్నారు. రాఖీ పండుగ సందర్భంగా పార్టీ మహిళా నాయకులు, కార్యకర్తలు, బ్రహ్మకుమారీ సంస్థ రాజయోగినులు ఆయనకు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రక్షా బంధనం అన్నది ఆత్మీయతలు, అనురాగాల పండగ అన్నారు.

- అన్నా చెల్లెళ్ల మధ్య బంధాన్ని మరింత పటిష్టం చేసేది రక్షా బంధన్ అని వైఎస్సార్‌సీపీ రాజమండ్రి పరిశీలకుడు, మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి రెడ్డి అన్నారు. రక్షా బంధన్ సందర్భంగా ఆయనకు వివిధ వర్గాలకు చెందిన మహిళలు రాఖీలు కట్టారు. ఆయన మాట్లాడుతూ రక్షా బంధన్ సాక్షిగా ప్రతి ఒక్కరికీ మేలు జరగాలన్నారు.

చల్లగా ఉండాలని...

కూర్మన్నపాలెం: అన్నా చెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలకు చిహ్నంగా నిలిచిన రాఖీ పండగను శనివారం వివిధ ప్రాంతాల్లో ఘనంగా జరుపుకున్నారు. వివిధ ప్రాంతాల్లో ఉన్న సోదరీమణులు అన్నదమ్ముల ఇళ్లకు చేరుకొని తమ ప్రేమకు సూచకంగా చేతికి రాఖీలు కట్టి ఆశీర్వాదం తీసుకున్నారు. అలాగే రాఖీ పండగతో పాటు జంధ్యాల పౌర్ణమి కావడంతో అనేకమంది పాతవాటిని విడిచిపెట్టి కొత్త జంధ్యాలు వేసుకోవడం కన్పించింది. ఉక్కు నిర్వాసితకాలనీలు, వడ్లపూడిలోని వివిధ ప్రాంతాల్లో పండగ వాతావరణం నెలకొంది.



వడ్లపూడిలో తమ్ముడికి రాఖీ కడుతున్న అక్క

గర్భిణులకు పౌష్టికాహారం అందజేత

అగనంపూడి: గర్భిణులు ఆరోగ్యంగా ఉంటే పుట్టబోయే పిల్లలు చురుగ్గా ఉంటారని అగనంపూడి ప్రాంతీయ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గోపీకృష్ణ అన్నారు. వీరి కోసం రోటరీ క్లబ్ సౌత్ జోన్ ఆధ్వర్యంలో సమకూర్చిన ప్రొటీన్ పౌడర్, ఐరన్ టానిక్‌లను శనివారం పంపిణీ చేశారు. ప్రతీనెలా ఈ కార్యక్రమం చేపడుతుండడం వల్ల గర్భిణుల్లో రక్తహీనత సమస్య ఉండబోదని, అలాగే అన్ని పోషకాలు సమృద్ధిగా అందుతాయని చెప్పారు. అలాగే రోగుల అవసరార్థం స్ట్రెచర్ ట్రాలీ బహూకరించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు పి.వై.నాయుడు, ఉమామహేశ్వర్‌రెడ్డి, ఉగ్గిన శ్రీనివాసరావు, రాజశేఖర్, జోగారావు, బోరకుమార్‌రెడ్డి, కొండలరావు పాల్గొన్నారు.



స్ట్రెచర్ ట్రాలీని అందిస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు

అండర్ పాత్ వంతెన విస్తరించాలి

అగనంపూడి: జీవీఎంసీ 85, 88 వార్డుల్లోని అగనంపూడి నిర్వాసితకాలనీలు, జేఎన్ఎన్‌యూఆర్‌ఎం, టిడ్కో, ఇందిరమ్మ ఇళ్ల సముదాయాలను అనుసంధానం చేస్తూ ఉన్న మంగళపాలెం మూడడుగుల అంతర్ పాస్ వంతెనను విస్తరించాలని, ఫుట్ ఓవర్ వంతెన నిర్మించేలా చర్యలు తీసుకోవాలని జీవీఎంసీ స్టాండింగ్‌కమిటీ సభ్యుడు మొల్లి ముత్యాలును శనివారం 85వ వార్డు నాయకులు కోరారు. ముత్యాలును కలిసిన నాయకులు తొలుత సత్కరించి తర్వాత వార్డులోని ప్రధాన సమస్యలను వివరించారు. కూర్మన్నపాలెం నుంచి లంకెలపాలెం వరకు మెట్రో ట్రైన్ పొడిగించాలని, అగనంపూడి సిగ్నల్ పాయింట్ వద్ద ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటు చేయాలని కోరారు. నాయకులు బి.సత్యనారాయణ, టి.వెంకటరమణ, వి.శ్రీను, బి.చందు, పి.అచ్యుత్, వి.నాగేంద్ర పాల్గొన్నారు.

సండే క్లాసిఫైడ్స్ — సాక్షి

Goods

INDUSTRY FOR SALE / LEASE
- **Small scale industry for lease** and sale with running condition at Sabbavaram. Contact : 98490 14946 [SCA25007124]

Real Estate

COMMERCIAL SPACE FOR SALE
- **(New) Commercial Space 3500** Sft. 3rd Floor, 3.70 Cr, Nr. Passport Office (Muralinagar) A to Z Real Eastate. Ph : 95421 56666 [V- 7273]

FOR SALE
- **10,000 Sqft Commercial Building** for sale Schools/ Hospitals/ Malls/ Hostels 660 SqYd Nr: HP Petrol Pump @BC Rd. Gajuwaka. Parking Avlb. Ph: 9849402090 [HA-16850]

FLAT FOR SALE
- **Ready to occupy new 3 Bed** Room, 1600 sft. N/F Flats for sale @ Lawsons Bay Colony, Vizag. Ph : 99492 92699 [V- 7241]
- **3 BHK NF 1800 Sft.** each Floor one flat at Revenue Nagar Layout Midhilapuri Vuda Colony UDS 66 sqyds. Cell: 7989172885, 9949912525 [SCA-25006946]

HOUSE FOR SALE
- పెందుర్తి జుత్తాడలో G+3 (సెల్లార్ ఇండివిడ్యువల్ హౌస్) N/F, 1250 Sft., 140 Sq.yds, కార్ పార్కింగ్, 30 Ft. CC రోడ్, NH-16 రోడ్ దగ్గరలో. ఫోన్ : 99493 47651, 80965 89747 [SCA25006974]
- రాంపురం జంక్షన్‌కు చేరువులో గల జనచైతన్య లే-అవుట్‌లో 152 గ॥లు S/E కార్నర్ 3 BHK & 116 గ॥ల ఈస్ట్ ఫేసింగ్ 2 BHK న్యూలీ ఇండివిడ్యువల్ బిల్డింగ్స్ అమ్మకమునకు కలవు. ఫోన్ : 91547 88788 [V- 14191]

PLOT FOR SALE
- **Plot for sale. 675sq. Yards east** facing size 60×100 GVMC Limits at bheemili. cont.98561 99999, 96427 71999 [SCA25007134]

PREMIUM FLAT FOR SALE in SIVAJIPALEM
2 BHK, 920 SFT
North facing
opp: Sivaji park Road
9866122731, 9000922731

TO-LET
2 BHK Flat above Rao's Furniture, Main Road, Dabagardens for rent for Office / Residence purpose.
98666 10474
83309 30838

- తమిళనాడు, అరుణాచలం దేవస్థానం నుండి 1కి.మి లోపు ఉన్న 2520 sq .f.t plot (36×70) అమ్మకం.సంప్ర: ✆ 81229 49848 [B-SCA25007154]
- డైరెక్ట్ ఓనర్ భీమిలి దగ్గర ASR ఉడా లేఅవుట్‌లో 266 చ॥గ॥ ఉత్తర ఫేసింగ్ (ప్లాట్ నెం 11) ఖాళీస్థలం 62 లక్షలకే అమ్మకంనకు కలదు. ఫోన్ : 83330 85135 [SCA25007193]
- జనచైతన్య సాయిభారతి లేఅవుట్ పెందుర్తి దగ్గర్లో చింతలపాలెం విలేజ్, కొత్తవలస మం॥ 220 Sq.yds 3 బిట్లు, 660 గజాలు అమ్మకం, డైరెక్ట్ పార్టీస్ మాత్రమే, గజం : 11,000/-. ఫోన్ : 98862 68791 [SCA25006985]
- **112 Sq.Yards, West & South** Facing Corner bit, B.PATTA Plot For Sale at Cheemalapalli, Vepagunta, Visakhapatnam. Cell: 77948 26155 [SCA25006871]
- **Ready to occupy :** విజయనగరం జిల్లా, నెల్లిమర్ల మండలం, మధుపాడ గ్రామ పరిధిలో పంచాయితీ స్థలాలు 100 గజాలు 3.5 లక్షలకే. కావల్సినవారు సంప్ర. ఫోన్ : 63001 72408 [V- 2835]

SITE FOR SALE
- **Smart Land Reality, Sampathipuram Vuda** Approval, East Facing, 167 Yards (3.5 Cents) 40 Feet Internal Roads, Near Kendriya Vidyalaya, Anakapalli-Kondaram Road. Ph: 87901 39632 [V- 791093]

TO-LET
- **2100 sft 5 Bed roomed Duplex for** residential/ Guesthouse/ Office for Rent. with Carpark, Visalaxinagar. Ph:94930 26234 / 75699 18731. [SCA25007105]

VMRDA PLOTS
Highway attached Project
BHOGAPURAM
@ Rs. 18,999 sq.yd
Location in Demand
9494790717, 9505061007

- **2BR 10flatsTOLET group housing/** coaching centre/Office/hostel etc at bhimili Anandavanam road point. 93988 98559 / 94930 26234. [SCA25007107]

Services

ASTROLOGY
- జ్యోతిష్యం వాటికి పరిష్కారం చూపబడును (ప్రేమ వివాహం, సంతానం, విద్య, వ్యాపారం,విదేశీయానం) మొ. సమస్యలకై 9989689194 బాబారజా ఖాన్. [H-783420]

GOLD LOANS
- లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 14035]

OLD AGE HOME
- Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్: 87904 49799, 90108 92178 [SCA25006954]

Wanted
- **SBI Life : Wanted Managers M/F** Fixed Salary. 25K + Incentive. Qlf : Inter, Graduation. Age : 25-45. House wifes & Ex. Servicemen. Ph : 86882 55733 [V- 14236]
- **Required Electronic goods** procurement field executives from all Electronic stores. Contact No: 9133399257 [G-191]

CHANGE OF NAME
I, Kokkiligadda Amos Vinaya Kumar, (New Name) S/o. Late Kokkiligadda Gangaraju, Resident of Door No. 43-17-1, Sree Nivas, 1st Floor-102, Venkatraj Nagar, TSN Colony, Visakhapatnam-530016, Andhra Pradesh, India, Now changed my Name from Kokkiligadda Amos Vinay Kumar (old name) to Kokkiligadda Amos Vinaya Kumar (New Name) Hence forth known as Kokkiligadda Amos Vinaya Kumar for all purpose.

- గ్రీన్ సిటీ గాజువాక దగ్గర మా కంపెనీ యందు HR & అడ్మిన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. కంప్యూటర్ & కమ్యూనికేషన్‌లో అనుభవం కలిగిన లేడీస్ / జెంట్స్ ఈ క్రింది ఇ-మెయిల్‌కి Resume పంపగలరు. mail@adelaar.in. Cont : 90105 59955 [SCA25006779]
- గాజువాక, ఎండాడ, మధురవాడ ఏరియాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. జీతం : రూ.14,000/- ✆ : 97051 56333, 78421 81184 [R-69]
- రిటైర్డ్ ఉద్యోగులు, హౌస్ వైఫ్స్, ఇన్సూరెన్స్ ఏజెంట్స్ మరియు మార్కెటింగ్ మిత్రులకు రియల్‌ఎస్టేట్ రంగమునందు ఉచితంగా శిక్షణ మరియు తదనంతరం ఉపాధి కల్పించబడును. ఫోన్ : 97059 40444 [SCA25006027]
- ప్రముఖ లిమిటెడ్ కంపెనీకి జిల్లాలోని అన్ని ఏరియాలకు మంచి వాక్చాతుర్యం గల అనుభవజ్ఞులైన మా॥ మేనేజర్స్, టీమ్ లీడర్స్, నెట్‌వర్క్ మార్కెటింగ్ లీడర్స్, టెలికాలర్స్ కావలెను. ప్రతిరోజు అద్భుత ఆదాయం. ✆ : 90634 32247. పూర్తి ట్రైనింగ్ ఇవ్వబడును [R-7686]
- విజయవాడలో A/C Rental Events కంపెనీకి డ్రైవింగ్ తెలిసిన హెల్పర్స్, A/C టెక్నీషియన్స్ కావలెను. జీతం:20-25,000/- భో+వసతి+ఫ్రీ ట్రైనింగ్. ✆ 99660 44671 [B-1272875]
- ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను పేషెంట్లను పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి భోజనం జీ 20K. ఫోన్: 8977639662, 8977639663 [SCA25007136]
- షిరిడిసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో లేడి వార్డెన్స్, లేడీ సూపర్ వైజర్స్, నర్సులు, ఆయాలు, భార్యభర్తలు కావలెను. ఫోన్: 8985114453, 9391036931 [HA-16124]
- హైదరాబాద్‌లోని వృద్ధాశ్రమంలో పని చేయుటకు నర్సులు, కేర్ టేకర్లు, ఆడ/మగ/జంట కావలెను. ఫోన్: 9347556162 / 8309615249 [HA-58956]

సాక్షి క్లాసిఫైడ్స్ — లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.

మురళీనగర్, మాధవధార	90101 33346
NAD, కంచరపాలెం	90108 10033
గోపాలపట్నం, పెందుర్తి	70759 89701
సీతమ్మధార, ద్వారకానగర్	90100 55116
డాబాగార్డెన్స్, జగదాంబ, MVP కోలనీ, మద్దిలపాలెం	90101 96663
గాజువాక	97059 33394

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా — నాలుగు లైన్లు రూ.475/- అదనపు లైను రూ.100/- + 5% జి.ఎస్.టి. అదనం

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.